

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 12 నవంబర్ 2023 | www.navatelangana.com



బుజ్జగింపులు

- ఆయా పార్టీల్లో రెబల్స్ బెడదలేకుండా జాగ్రతలు
- గజ్వేల్, సిద్దిపేట, ఇతర చోట్ల స్వంత్రులతో చర్చలు
- రాజీకొస్తే తాయిలాలు
- అభ్యర్థులకు భలే గిరాకీ

టికెట్ల కేటాయింపుపర్వం పూర్తయ్యాక కాస్త ఊపిరి పీల్చుకున్న ఆయా పార్టీ అభ్యర్థులకు నామినేషన్ల ఘట్టం ముగియగానే మరో టెన్షన్ వచ్చిపడింది. ఒక్కో నియోజకవర్గంలో పదులు, వందల సంఖ్యలో నామినేషన్లు వేయడంతో బరిలో నుంచి తప్పించేందుకు బుజ్జగింపుల పర్వం నడుస్తోంది. ఎక్కువ మంది పోటీలో ఉంటే ఈవీఎంలను ఎక్కువ పెట్టాల్సి వస్తుంది. అదే జరిగితే ఏ ఈవీఎంలో ఎవరి గుర్తుకు ఓటేయాలో ఓటర్లు కన్‌ఫ్యూజ్ అవుతారు. ఇది గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు రెబల్స్, స్వతంత్ర అభ్యర్థులతో రాజీ భేరాలు సాగిస్తున్నారు. నర్సాపూర్, నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ నేతలు చేతులు కలిపారు. గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్, జహీరాబాద్, దుబ్బాక, నారాయణఖేడ్, అందోల్ వంటి నియోజకవర్గాల్లో అభ్యర్థుల సంఖ్యను తగ్గించేందుకు బేరసారాలు సాగిస్తున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్‌లో టికెట్ల కోసం కొట్లాడినోళ్లే బేరసారాలతో రాజీకుదుర్చుకుంటున్నారు. టికెట్ కోసం ఒకరిపై మరొకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకున్న వాళ్లే చేతులు కలిపి ఐక్యతారాగం వినిపిస్తున్నారు. నర్సాపూర్ టికెట్ కోసం గాలి అనిల్‌కుమార్ తీవ్ర ప్రయత్నం చేసినా అధిష్టానం అవకాశం ఇవ్వలేదు. ఆవుల రాజిరెడ్డికి టికెట్ ప్రకటించి బీఫాం కూడా ఆయనకే ఇచ్చారు. దీంతో గాలి అనిల్‌కుమార్ తిరుగుబాటు అభ్యర్థిగా భారీ జనసమీకరణతో నామినేషన్ దాఖలు చేశారు. దీంతో నర్సాపూర్ నియోజవర్గంలో కాంగ్రెస్ రెండు గ్రూపులుగా చీలింది. అనిల్‌కుమార్‌తో పాటు అంజనేయులు గౌడ్, రవిందర్‌రెడ్డిలు సైతం తిరుబాటు చేసినా అంతా గఫ్‌చుప్ అన్నట్లుగా కలిసిపోయారు. రాజిరెడ్డి గెలుపు కోసం కలిసి పనిచేస్తామంటూ చేతులు కలిపారు. చేరసారాల్లో భారీ ఎత్తున డబ్బు ఆఫర్లు నడిచినట్లు తెలుస్తోంది. నారాయణఖేడ్‌లోనూ టికెట్, బీఫాం వచ్చిన సురేష్‌షెట్కర్‌తో సంజీవరెడ్డి రాజీకుదిర్చుకున్నారు. టికెట్, బీఫాం తనకిస్తే వచ్చే ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఇవ్వడంతో పాటు ఖర్చులు కూడా భరించేటట్లు ఒప్పందం జరిగినట్లు తెలుస్తోంది.

స్వతంత్రులకు భరే గిరాకీ

ఉమ్మడి మెదక్ జిల్లాలోని 11 నియోజకవర్గాల్లోనూ స్వతంత్ర అభ్యర్థులు భారీ ఎత్తున నామినేషన్ వేశారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ వంటి ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు వందలాది మంది స్వతంత్రులు నామినేషన్ వేశారు. మల్లన్నసాగర్ నిర్వాసితులు పూర్తి స్థాయిలో నష్టపరిహారం

2లో...

సీపీఎంను గెలిపించండి



- కార్మికుల సమస్యలపై చట్టసభ లో గళ మెత్తుతా
- ఒక్క అవకాశం ఇవ్వండి
- పటాన్‌చెరు సీపీఎం అభ్యర్థి జె.మల్లికార్జున్

నవ తెలంగాణ - పటాన్‌చెరు

'కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గళమెత్తే తనను భారీ మెజార్టీతో గెలిపించి చట్టసభకు పంపించాలని పటాన్‌చెరు సీపీఎం అభ్యర్థి జె.మల్లికార్జున్ ఓటర్లను కోరారు. శనివారం సీపీఎం అభ్యర్థి వివిధ పరిశ్రమల వద్ద ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాడే

2లో...

పోలింగ్‌కు సన్నద్ధం కావాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్
- పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి
- ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా చైతన్య పరచాలి
- బానూర్ పోలింగ్ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ - పటాన్ చెరు

పోలింగ్ ఏర్పాట్లకు సన్నద్ధం కావాలని నియోజకవర్గం ఎన్నికల అధికారి(ఆర్ఓ)కి సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదేశించారు. శనివారం పటాన్‌చెరు రిటర్నింగ్ అధికారి కారాలయాన్ని జిల్లా ఎన్నికల అధికారి డా.శరత్ అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్‌తో కలిసి పరిశీలించారు. నామినేషన్లు, స్క్రూటినీ, పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లు,

2లో...




కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు



2లో...

అంగన్వాడీలకు తాళం



2లో...

మీకు తెలుసా !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం టి.అంజయ్య

- 16 నెలలు సీఎంగా పదవీకాలం

నవతెలంగాణ - రామాయంపేట

రామాయంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన టంగుటూరి అంజయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1980 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డిపై అవినీతి ఆరోపణలు రావడంతో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ టంగుటూరి అంజయ్యను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సీఎం చేశారు. 1980 అక్టోబర్ 11న సీఎంగా బాధ్యతలను స్వీకరించారు. అప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా ఉన్నారు. 16 నెలలు ముఖ్యమంత్రిగా పనిచేసిన తరువాత సొంత ప్రభుత్వంలోనే అసమ్మతివాదులు పెరిగిపోవడంతో 1982 ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.



బుజ్జగింపులు

(మొదటి పేజీ తరువాయి)

రాలేదన్న నెపంతో కేసీఆర్‌కు వ్యతిరేకంగా నామినేషన్లు వేశారు. అలాగే హైదరాబాద్‌లోని ఓ గ్రేటర్ కాలనీలో ప్లాట్ల నిర్వాసితులు సైతం 45 మంది వరకు నామినేషన్లు వేశారు. వీరంతా పోటీలో ఉంటే గజ్వేల్ నియోజకవర్గంలో 127 మంది అభ్యర్థుల కోసం పదుల సంఖ్యలో ఈవీఎంలు పెట్టాల్సి వస్తది. దీంతో వాటిల్లో ఏ ఈవీఎంలో ఏ పార్టీ అభ్యర్థి గుర్తు వస్తుందో గుర్తు పట్టడం కష్టంగా మారుతుంది. పైగా కారు, చెయ్యి, కమలం వంటి గుర్తులు చిన్న సైజులో ఉంటాయి. ఎక్కువ మంది స్వతంత్రులకు కేటాయించి గుర్తులతో వీటిని పోలి ఉండే అవకాశముంది. అదే జరిగితే కేసీఆర్‌కు ఓటు వేయాలనుకున్న వాళ్ల కారు గుర్తును వెతికి మరీ వేయడం కష్టమవుతుంది. అలాగే పోలిక ఉండే గుర్తులుండడం వల్ల కూడా కారు అభ్యర్థి కేసీఆర్‌కు ఇబ్బంది కానుంది. అందుకే బీఆర్ఎస్ నేతలు రంగంలోకి దిగి నిర్వాసితులతో చర్చలు జరుపుతున్నారు. బుజ్జగించడం ద్వారా పోటీ నుంచి తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే సిద్దిపేటలో నిరుద్యోగులు, అమరవీరుల కుటుంబాలు, హుస్నాబాద్‌లో గౌరవెల్లి నిర్వాసితులు భారీ ఎత్తున పోటీ చేశారు. వీరిని కూడా విత్‌డ్రా చేసుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారు. జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్, పటాన్‌చెరులోనూ పోలిక ఉన్న గుర్తులు వచ్చే ప్రమాదముందన్న కారణంగా కొందర్ని బరిలోంచి తప్పించేందుకు వారితో మాట్లాడుతున్నారు. రోడ్ రోలర్, టిప్పర్ వంటి గుర్తులు ఇస్తే ప్రధాన పార్టీల అభ్యర్థుల గుర్తుల్ని పోలి ఉండే అవకాశముంది. ఎక్కువ ఈవీఎంలు పెట్టాల్సి వస్తే కూడా ఓటర్లు ఎందులో తమకు నచ్చిన అభ్యర్థి గుర్తు ఉన్నదనేది చూసి ఓటేయడం కష్టంగా మారుతుంది. ముఖ్యంగా వృద్ధుల ఓట్లు ఒకరికి బదులు మరొకరికి పడే ప్రమాదముంది.

సీపీఎంను గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

నాయకుడిని గెలిపించాలని కోరారు, ఇప్పటి వరకు గెలిచిన ఎమ్మెల్యేలు ఏ రోజు కూడా కార్మికుల సమస్యలపై శాసనసభలో ప్రశ్నించలేదన్నారు. మిగతా అభ్యర్థులకు కార్మికుల సమస్యలు, కార్మిక చట్టాల గురించి ఏమాత్రం తెలియదన్నారు. కార్మికుల కోసం గత 30 ఏళ్ల నుంచి నిరంతరం సేవ చేస్తున్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనేక పరిశ్రమలలో మంచి వేతన ఒప్పందాలు చేసిన చరిత్ర సీఐటీయూదని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసిన చరిత్ర తనకు ఉందని అన్నారు. కనీస వేతనాలు పెరగాలంటే, కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, కార్మిక హక్కులు కావాలనుకుంటే తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య, పటన్ చెరు సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, రవి, సంతోష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు సన్నద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఓటర్ స్లిప్పుల పంపిణీ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ జారీ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ల స్క్రూటినీ జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, నామినేషన్ల స్క్రూటినీ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ వివరించారు. ఓటర్ స్లిప్పులను రేపటినుండి పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఓటర్ లిస్టును డౌన్లోడ్ చేసుకుని ప్రింటింగ్ కు ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రం వారీగా ఓటర్ లిస్టులు సిద్ధం చేసుకోవాలనీ సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి సకాలంలో దరఖాస్తులను స్వీకరించి ,పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో తగిన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ విషయంలోనూ ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని, అందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డి, రిటర్నింగ్ అధికారి దేవుజా, సహాయ రిటర్నింగ్ అధికారి, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ పటాన్ మండలం, భానూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రంలో గల వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని, దివ్యాంగులకు ర్యాంప్, వీల్ చైర్ సౌకర్యం ఉండాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ ఏర్పాట్లపై బిఎల్ఓ లను ఆరా తీశారు. ఓటర్లందరూ నవంబర్ 30న ఖచ్చితంగా ఓటు వేసేలా చైతన్య పరచాలని సూచించారు. రిటర్నింగ్ అధికారి దేవుజా వున్నారు.

కారును ఢీ కొట్టిన లారీ

నవతెలంగాణ-కొండపాక

కుకునూర్‌పల్లి వద్ద రాజీవ్ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును అదేవైపు నుంచి వెళ్తున్న లారీ వెనుకనుంచి ఢీ కొట్టింది. దాంతో ముందుకు దూసుకెళ్లిన కారు రోడ్డు పక్కన కూర్చున్న బొబ్బాయిపల్లికి కొన్నమైన కొమురవ్వను (55)ఢీ కొనగా రెండు కాళ్ళు విరిగి పోయాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేష్‌లు చేరుకుని ప్రథమ చికిత్స చేసి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగర వేస్తాం

- ఆవుల రాజిరెడ్డి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేస్తాం
- కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు అధిష్టానం సూచన మేరకు కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలందిరం కలిసికట్టుగా కృషి చేస్తామని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త విభేదాలను పక్కనపెట్టి నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి పని చేయాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తానన్న ఆలోచనతో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను మోసం చేసి వెళ్లిన సునీతారెడ్డిని ఈ ఎన్నికల్లో ఓడించి కార్యకర్తలకు గిఫ్టుగా ఇస్తామన్నారు. సర్పంచ్ పదవి కూడా చేయని వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి అని తనపై మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలు సరికాదన్నారు. మంత్రి హరీశ్‌రావు ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందు ఈ పదవి చేపట్టారో చెప్పాలన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన సమయంలో సునీతారెడ్డిని చెల్లని రూపాయి అన్న మంత్రి హరీశ్‌రావు ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎలా చెల్లిందని ప్రశ్నించారు. తన విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి ,సుహాసిని రెడ్డి కరుణాకర్ రెడ్డి ,నరేందర్ రెడ్డి, మల్లేశం, అశోక్, సురేష్ ,రిజ్వాన్, ఉదయ్, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి వినోద, భాస్కర్ రాజు పాల్గొన్నారు.

ఓటు వేసిపో..
ఓటమి తప్పించుకో



ఓటేసే.. ఓటరన్నో..
ఒక్కరోజే.. రాజువన్నో..
సికెసూ ముక్కుంటరే.. ఓటరన్నో
షియ్యా కూరంటరే.. ఓటరన్నా
ఎఙ్గా మందంటరే.. ఓటరన్నో
సల్లా బీరంటరే.. ఓటరన్నా
దావతిత్తమంటరే.. ఓటరన్నో
దబిడిదిబిడి జేస్తరే.. ఓటరన్నా
ఆల్ ఫ్రీ అంటరే.. ఓటరన్నో
ఆమ్యామ్యా మంటరే.. ఓటరన్న
ఒట్టుపుడస్తరే.. ఓటరన్నో
గాయి గాయి జేస్తరే.. ఓటరన్న
ఎర్రేషాలేస్తరే.. ఓటరన్నో
ఎంగిలప్పు గామాకే.. ఓటరన్న
బిచ్చమేయ మంటరే.. ఓటరన్నో
బిచ్చగాన్ని జేస్తరే.. ఓటరన్నా
తాయిలాలంటరే.. ఓటరన్నో
తన్నీ తరిమేస్తరే.. ఓటరన్న
తబలా వాయిస్తరే.. ఓటరన్నో
తద్దినమే జేస్తరే.. ఓటరన్నా
ముందు చూపు మరవకే.. ఓటరన్నో
మందుచూపు మరిచిపో.. ఓటరన్నా
కోటరు తెచ్చిస్తరే.. ఓటరన్నో
కొంప ముంచి పోతరే.. ఓటరన్నా
పసరు కక్కే పని చెయ్యే.. ఓటరన్నో
ఫకరు దించే పనిజెయ్యే.. ఓటరన్నా
మాయదారి లోకమిదీ.. ఓటరన్నో
మాయాలోనా పడమాకే.. ఓటరన్నా
ఆగమాగమెందుకే.. ఓటరన్నో
అదును జూసి ఓటెయ్యే.. ఓటరన్నా
భారమని అనుకోకే.. ఓటరన్నో
బాధ్యతగ ఓటెయ్యే.. ఓటరన్నా

- మహేష్, టీచర్

బీఆర్ఎస్ పార్టీ వెన్నెముక బీఎస్ఆర్

- ప్రజా సేవలో 'బోయినిపల్లి' వారసులు
- బీఆర్ఎస్ పార్టీలో బోయినిపల్లి నేతల కీలక పాత్ర
- కేసీఆర్, హరీశ్ రావు సూచనలతో ప్రజల్లోకి

నవతెలంగాణ-బెజ్జంకి

భారత దేశ స్వాతంత్ర్య పోరాటం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో బోయినిపల్లి కుటుంబానికి ప్రత్యేక అనుబంధముంది. బ్రిటీష్ పరిపాలనలో బంది అయిన భారత దేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యంకోసం చేపట్టిన స్వాతంత్ర్యోద్యమంలో బోయినిపల్లి వెంకట రామరావు(బోవెరా) కీలక పాత్ర పోషించి కరీంనగర్ గాంధీగా ఖ్యాతి గడించారు. ఆంధ్ర పాలకుల చేతిలో అన్యాయానికి గురైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన ఉద్యమంలో బోయినిపల్లి వారసులు కీలకపాత్ర పోషించారు. ఉద్యమ పార్టీగా టీఆర్ఎస్ అవతరించి ప్రజాదారణతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పదేండ్లుగా రాష్ట్రాన్ని పరిపాలించి బీఆర్ఎస్ పార్టీగా ఎదిగింది. రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీలో మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన బోయినపల్లి కుటుంబ వారసులు సభ్యులు కీలకపాత్ర పోషిస్తున్నారు. అటు కేసీఆర్, ఇటు తన్నీరు హరీశ్ రావుల సూచనలతో పార్టీకి విధేయులుగా పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారు. రాష్ట్ర పార్టీలో పని చేస్తూనే బోయినిపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ ఎంపీగా ఎన్నికై సుమారు ఐదేళ్లు ప్రజా సేవ చేశారు. నేడు బీఆర్ఎస్ పార్టీలో సీఎం కేసీఆర్ కు నమ్మకస్తునిగా వ్యవహరిస్తూ అత్యంత ప్రాధాన్యమైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. బోయినిపల్లి శ్రీనివాస్ రావు మండల బీఆర్ఎస్ పార్టీకి వెన్నెముకగా నిలుస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ చేరికల కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బోయినిపల్లి నర్సింగ రావు తోటపల్లి గ్రామ సర్పంచ్‌గా పని చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో బోయినిపల్లి వారసులను టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి సముచిత ప్రాధాన్యతతో పాటు ప్రత్యేక గుర్తింపు ఉంది. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో బోయినిపల్లి కుటుంబ వారసులు తమదైన శైలిలో పనిచేస్తూ నేటికి అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తునే ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.

విధేయుడిగా పని చేయడమే కర్తవ్యం



ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ ప్రజాదారణతో అంచెలంచెలుగా ఎదిగి బీఆర్ఎస్ పార్టీగా అవతరించింది. పార్టీ సిద్ధాంతం ప్రకారం పనిచేయడమే ప్రధాన కర్తవ్యం. రాష్ట్ర ఏర్పడిన అనంతరం అత్యంత ప్రజాదరణతో పదేండ్ల పరిపాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజామోద యోగ్యమైన సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేసింది. రాష్ట్రాభివృద్ధి భారత దేశానికి దిక్సూచిలా మారింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు మళ్లీ అధికారంలోకి తీసుకువస్తాయి. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు ఈ ఎన్నికల్లో పట్టం కడతారు.

-బోయినిపల్లి శ్రీనివాస్ రావు,
బీఆర్ఎస్ మండల చేరికల కమిటీ చైర్మన్,తోటపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో పట్టణాలకు ధీటుగా, గ్రామాల అభివృద్ధి జరిగిందని మర్కుక్ జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ఎంపీపీ మంద బాల్‌రెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని గంగాపూర్ యాసుఫ్ ఖాన్ పల్లిలో గ్రామంలో సర్పంచ్ గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో కేసీఆర్ గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రైతు బంధు సమితి మండలాధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు జంపల్లి శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ జగదీష్ సింగ్, యాదవ మహా సభ మర్కుక్ మండలాధ్యక్షులు గడ్డం ప్రవీణ్ యాదవ్, వివిధ శాఖల డైరెక్టర్లు బబ్బూరి రాండాస్ గౌడ్, యావగారి సంతోష్ రెడ్డి, ప్రవీణ్ చారి, పీఏసీఎస్ జగదేవపూర్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, రాంసింగ్, విజయసింగ్‌లున్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోకండి

ఎమ్మెల్యే మాణిక్‌రావు

నవ తెలంగాణ - న్యాల్‌కల్

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం ఖలీల్‌పూర్, గంగ్వార్, హుసెల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఖలీల్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల నాయకులు భాస్కర్, ముంగి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ గౌసోద్దీన్, నిరంజన్‌రెడ్డి, పాండురంగారావు పాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, ఖలీల్‌పూర్ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి, మానయ్య, పి. వినోద్ , విఠల్ రెడ్డి , కిష్టారెడ్డి , పూర్ణచందర్ పాల్గొన్నారు.

కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు

నవతెలంగాణ-తొగుట

60 ఏండ్లు పైబడిన వృద్ధులకు, ఒంటరి మహిళలకు, పురుషులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోర్టు తీర్పు ఇవ్వడం ప్రభుత్వానికి చెంప పెట్టు అని మల్లన్నసాగర్ భూనిర్వాసితులు పేర్కొన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వం నిర్వాసితులను పూర్తిగా మోసం చేసిందని మండిపడ్డారు. 2016లో ప్రాజెక్టు నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం భూసేకరణ ప్రారంభించింది. అప్పటి నుండి నిర్వాసితులు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చట్టాన్ని తుంగలో తొక్కి మోసానికి పాల్పడిందని వారు ఆరోపించారు. భూములు తీసుకునే వరకు అందరికి ప్యాకేజీలు, పరిహారాలు, ఇతరాలకు సంబంధించిన అన్ని ఇస్తామని చెప్పి మాట తప్పిందని మండిపడ్డారు. 2019లో ప్యాకేజీలు కొందరికి ఇచ్చి కొందరికి నిలిపివేయడంతో కోర్టును ఆశ్రయించామని తెలిపారు. కోర్టుతీర్పుతో 900 వందల మందికి మేలు చేకూరనుందని హర్షం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.

అంగన్వాడీలకు తాళం

నవతెలంగాణ-నార్సింగి

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు విద్యను అందించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ బాధ్యతను టీచర్లకు అప్పగించారు. కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. మండల పరిధిలో 22 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి. శనివారం పెద్దతండా, వల్లభాపూర్‌లోని సెంటర్లను నిర్వాహకులు తెరవలేదు. గతంలో చాలా సార్లు మీడియాలో వీటి పై కథనాలు వచ్చినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. అంగన్వాడీ టీచర్లు సమయ పాలన చేయకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. శనివారం అసలుకే ఈ అంగన్వాడీ సెంటర్లను తెరవక పోవడం విస్మయాన్ని కలిగిస్తోందని పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని నస్కల్ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద రూ. 54 వేల నగదును పట్టుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌కు చెందిన కాశిరెడ్డి శ్రీధర్ రెడ్డి నుంచి రూ.54 వేల నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా రూ.50 వేల కంటే ఎక్కువ తీసుకు వెళ్ళరాదన్నారు. సరైన పత్రాలు ఉన్నట్లయితే విడిచిపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ అభ్యర్థిగా నారాయణరెడ్డి

నవతెలంగాణ-చిలిపిచేడ్



చిలిపిచేడ్ మండలం శీలంపల్లి గ్రామానికి చెందిన నారాయణరెడ్డి నర్సాపూర్ బరిలో నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్‌ఎస్‌పై వ్యతిరేకత వల్లే ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని నారాయణరెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో తిరుగుతూ ప్రచారం చేస్తానని, ఆశీర్వదించి ఓటు వేయాలని కోరుతానన్నారు.

లేగదూడపై చిరుత దాడి

నవతెలంగాణ-పాపన్నపేట





మండల పరిధిలోని అన్నారం శివారులో శనివారం తెల్లవారు జామున చిరుత పులి దాడి చేసి లేగ దూడను చంపేసింది. టేక్మాల్ సెక్షన్ అధికారి శ్రీనివాస్ నాయక్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన మూన్యా నాయక్ తన పశువులను గ్రామ చివరలో గల కొట్టంలో కట్టేశాడు. తెల్లవారు జామున చూసేసరికి లేగ దూడ చనిపోయింది. అక్కడ ఉన్న పాద ముద్రల ఆధారంగా, చిరుత పులి దాడి చేసి దూడను చంపినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు ఒంటరిగా ఆటవీ ప్రాంతంలోకి వెళ్లవద్దని, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు అటవీశాఖ అధికారులు సూచించారు.

బీఆర్‌ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవ తెలంగాణ-కౌడిపల్లి : బీఆర్ఎస్, బీజేపీ నుంచి దాదాపు 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేరారు. శనివారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నుంచి నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ అధ్యక్షులు ఉట్ల సురేష్, వెంకాగోని అంజా గౌడ్, మమ్మద్ నగర్ సొసైటీ డైరెక్టర్ మల్లేశం, వార్డ్ మెంబర్లు సంతోష్ గౌడ్, చల్ల నరసింహులు, ఊట్ల లక్ష్మయ్య, వడ్ల నర్సింలు షేక్ కృష్ణ గౌడ్, షేక్ నారా గౌడ్, చామకూర నర్సింలు, దాదాపు 200కు పైగా పార్టీలో చేరారు. సలాబత్ పూర్ పంచాయతీలోని పీర్లతాండకు చెందిన 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ యాదగౌడ్, చిలప్ చెడు మాజీ జెడ్పీటీసీ చిలుముల శేష సాయి రెడ్డి, జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, సుధీర్ రెడ్డి, పాషా, తిమ్మాపూర్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోచయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సింలు పాల్గొన్నారు

బీఆర్‌ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చేర్యాల : మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ మంగోలు చంటి, బూత్ కమిటీ సభ్యులు కాశెట్టి భాగయ్య,తాహెర్,కొట్టే గణేష్, కాట మోహన్, బొంగోని రామచంద్రం, బుట్టి హరీష్, నవీన్ పాల్గొన్నారు.

వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల నిఘాలో ఎన్నికలు

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్



కేంద్ర ఎన్నికల సంఘం నిబంధల మేరకు సీసీ టీవీ, కెమెరాల నిఘా, వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణలో ఎన్నికలు ప్రశాంతంగా జరపాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో వెబ్ కాస్టింగ్, సీసీ టీవీ కెమెరాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీసీ టీవీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా ఓటింగ్ రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించారు. వెబ్ కేటగిరిలు విభజన, సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. త్రాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎన్ సీసీ వాలంటీర్స్‌ని ఓటింగ్ ప్రక్రియలో వినియోగించు కోవాలన్నారు. వారికి ఒక రోజు ట్రైనింగ్ ఇవ్వాలని, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూంలలో పక్కుందీగా నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు రమేష్, వేంకటేశ్వర్లు, డిపిఓ సాయిబాబా, ఈఎండి సందిప్, డీఎస్ఓ రాజిరెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు భారీ షాక్

కాంగ్రెస్‌లో చేరిన శివంపేట మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తా

నవ తెలంగాణ నర్సాపూర్



శివంపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది . శివంపేట మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తా శనివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సుమారు 100 మంది కార్యకర్తలతో కలిసి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాణిక్ రావు ఠాక్రే నవీన్ గుప్తకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, సుహాసిని రెడ్డి, రవీందర్ రెడ్డి, చిలిపిచెడ్ మాజీ జెడ్పీటిసి శేషా సాయి రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి విష్ణు, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చె న్నాపూర్ మాజీ సర్పంచ్ మన్నె నర్సింలు, శివంపేట మాజీ ఉపసర్పంచ్ బిస్కుందు, శివంపేట మండల గౌడ సంఘం అధ్యక్షులు కొడకంచి రవీందర్ గౌడ్, నాయకులు రాములు, గణేష్ గౌడ్, నాగేష్, సత్యనారాయణ, సోను, లింగం, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

దర్గాకు రూ.1.11 లక్షల విరాళం

కులమతాలకతీతంగా విరాళాలను అందజేస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలోని హజరత్ మహబూబ్ సుభాని సాహెబ్ పిరానే పీర్ దస్తగిర్ దర్గా కు చిట్కుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి దర్గా మరమ్మతు కోసం లక్ష 11 వేల విరాళాన్ని అందజేశారు. ఎంతో ప్రసిద్ధి గల దర్గా మరమ్మత్తు కోసం స్థానిక ముస్లిం మైనార్టీ మత పెద్దల విజ్ఞప్తి మేరకు మరమ్మత్తుల కోసం ముందుకు వచ్చిన తార విష్ణువర్ధన్ రెడ్డి తన వంతుగా లక్ష 11 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి దర్గా మారమత్తులు పూర్తి చేశారు. దర్గా వద్ద మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తార విష్ణువర్ధన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. కులమతాలకతీతంగా దేవాలయాల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని నిరుపేదలకు ఎల్లవేళలా సహాయం చేసేందుకు తాను ముందుంటానని తారా విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మరింత ముందుకు సాగి అన్ని వర్గాల అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తానని తార విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖదీర్ హుస్సేన్, ఇమ్రాన్, అఖిల్, జమీల్,షఫీ, గౌస్, హమీద్, కొండారెడ్డి గారి విట్టల్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూమయ్య, జనార్దన్ రెడ్డి, వెంకటరెడ్డి, బంగ్లా రమేష్, నరేందర్ రెడ్డి, ఎండి జామిల్ పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు

కుల రాజకీయాలతో ఏ నాయకుడు రాజకీయంగా ఎదగలేరు

ఎమ్మెల్యే మదన్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



కుల రాజకీయాలతో ఏ నాయకుడు రాజకీయంగా ఎదగలేదని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్, ఆధ్మాపూర్ జక్కపల్లి, చిప్పల్ తుర్తి , ఎమ్మెల్యే మదన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ మ్మెల్యే అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డిని గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలు అందించాలన్న లక్ష్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జక్కపల్లి గ్రామంలో వడ్లను నేర్పి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాబ్యానాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, నాయకులు కొండల్ రెడ్డి, సూరారం నరసింహులు, సత్యం గౌడ్, తొంట వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్, రాజయ్య, సర్పంచులు శ్యామల లక్ష్మణ్ గౌడ్, వెంకటలక్ష్మి శ్రీనివాస్, జితేందర్ రెడ్డి, యశోద సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి

పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పిస్తా

స్వతంత్ర అభ్యర్థి చికుర్తి లక్ష్మారెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్



ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని నర్సాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి చీకుర్తి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఆయన నర్సాపూర్ పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమన్నారు. కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజల సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. 1981 సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల్ మాందాపూర్ గ్రామంలో వెంకట్ రెడ్డి బుచ్చమ్మలకు జన్మించానన్నారు. 2014 లో స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ గా పోటీ చేసి కేవలం మూడు ఓట్లతో ఓడిపోయానన్నారు 2019లో కొండాపూర్ జడ్పిటిసిగా పోటీ చేసే మళ్లీ ఓటమి చెందానన్నారు. ప్రజల సేవకై ప్రజల ఆశీర్వాద స్ఫూర్తితో రాజకీయాల్లోనే ఉండాలన్నదే తన లక్ష్యంగా పనిచేస్తూ మళ్లీ 2023 ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నానన్నారు. తనను నర్సాపూర్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ, యువకులు ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నర్సాపూర్ నియోజకవర్గంలో ఎన్నారైల సహకారంతో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. ఇప్పటివరకు నర్సాపూర్ నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు నర్సాపూర్ నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడంతో నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు, యువతీ యువకులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. తనను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తానని లక్ష్మారెడ్డి తెలిపారు..

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-చిన్నశంకరంపేట

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మ దేవేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం జంగరాయి, చందాపూర్, మల్లుపల్లి, రుద్రారం, చందంపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులు, బోనాలతో స్వాగతం పలికారు, డప్పు సప్పులతో గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీల 70 ఏళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రతి ఇంటికి కేసీఆర్ సంక్షేమ పథకాలు ఏదో రూపంలో అందాయన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు ఏకే గంగాధర్ రావు, పోతరాజు రమణ, జడ్పిటిసి పట్లొరి మాధవి రాజు, లక్ష్మారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు లక్ష్మీ నరసయ్య, శ్రీలత స్వామి రాజ్, జ్యోతి, రమ, ఉపసర్పంచ్ శ్రీహరి, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

- ఊరువాడల్లో కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ప్రచారం
- పార్టీ మ్యానిఫెస్టోలను వివరిస్తున్న కార్యకర్తలు
- తమకంటే... తమకే ఓటు వేయాలని అభ్యర్థిన











నవతెలంగాణ-మద్దూరు: పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మద్దూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని లద్నూర్ గ్రామంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి కుమారుడు పల్లా అనురాగ్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశంలతో కలిసి కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, సర్పంచ్ జీడికంటి సుదర్శన్, మాజీ సర్పంచ్ పుట్ట వెంకటరమణ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నంద శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కాసర్ల కనకరాజు, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఉమ్మడి మద్దూరు మండల ఇంచార్జ్ పాకాల కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు మానేప ల్లి ప్రభాకర్, అన్నోజు కనకచారి, శ్రీనివాస్, యూత్ నాయకులు మానేపల్లి వంశీ మచ్చ ఉపేందర్, చందు శరత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్: పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని 6వ వార్డులో బీఆర్ఎస్‌కు ఓటేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు వాలా సుప్రజా నవీన్ రావు, గూళ్ళ రాజు, బొజ్జ హరీష్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న , సుద్దాల చంద్రయ్య ,పట్టణ అధ్యక్షులు యండి అన్వర్, యండి అయూబ్, ఇందిరాల సారయ్య, బండి పుష్ప, మేకల వికాస్ యువత అధ్యక్షులు పూదరి రవీందర్‌గౌడ్, జనగామ రవీంద రావు, వాల నవీన్‌రావు, లక్ష్మణ్ నాయక్, స్వరూప, బొనగిరి రజిత, భారతి, భూపతి రెడ్డి, ముప్పిడి రాజిరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకి లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా మండలంలోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఖానాపూర్, నాగరాజుపల్లి గ్రామాల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి నేతృత్వంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడోసారి లక్ష యాభై వేల మెజార్టీతో మంత్రి హరీశ్‌రావు గెలుపు ఖాయమన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ డిపాజిట్ కోల్పవడం మరోసారి ఎదుర్కొంటయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, సర్పంచు లు ఐలేని సత్తవ్వ, పాకాల కల్పనబాబు, ఉపసర్పంచులు, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, నా యకులు వెంకట్ రెడ్డి, కూతురు రాజిరెడ్డి, దువ్వల మల్లయ్య, సారయ్య, రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, గోవిందారం రవి, సంగు పురేందర్, మహేందర్ రెడ్డి, సతీష్‌గౌడ్, అనిల్, గుడికందుల పద్మ,రాములమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటూ: బీఆర్ఎస్‌కి ప్రజలే ప్రచార కర్తలనీ మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి హరీశ్‌రావుకి మద్దతుగా పట్టణ 11,12వ వా ర్డు ల లో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గడపగడపకు కలియతిరుగుతూ సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే వారిని నమ్మిమోస పోవద్దన్నారు. మీరు వేసే ఓటు సిద్దిపేటలో రాబోయే ఐదేండ్ల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అభివృద్ధిలో సిద్దిపేట ఎప్పుడు ముందే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, స్థానిక కౌన్సిలర్లు దాసరి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, రేఖశ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థిలు ఊరువాడల్లో కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. వివిధ పార్టీల మ్యానిఫెస్టోలను ఓటర్లకు వివరిస్తూ తమకంటే... తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రతి గ్రామం, పట్టణాల్లో ఎన్నికల ప్రచార వాహనాలు, నాయకులు, కార్యకర్తల సందడితో పండుగ వాతావరణం నెలకొంటోంది.

నవతెలంగాణ-గజ్వేల్: తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని గజ్వేల్ ఎంపీపీ దాసరి అమరావతి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు అన్నారు. శనివారం గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. శనివారం గ్రామానికి చెందిన 50 మంది యువకులు బీజేపీ, కాంగ్రెస్‌లను వదిలి ఈరోజు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నిన రాష్ట్రం లో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనానాని ఒకప్పుడు గ్రామాలు అన్ని నీళ్లు లేక బోర్లన్నీ అడుగంటి పోయాయని నేడు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం ద్వారా మల్లన్న సాగర్ కొండ పోచమ్మ రిజర్వాయర్ ద్వారా కుంటలు చెరువులు నింపి పంట లకు నీళ్లు పుష్కలంగా అందిస్తున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి అమరావతి, జడ్పీటిసి మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ రైతుబంధు సమీటీ అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపి కృష్ణ గౌడ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు రవీందర్ రావు, చంద్రమోహన్ రెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, దయాకర్ రెడ్డి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రఘుపతిరెడ్డి, నాయకులు రమేష్‌గౌడ్, సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, శివకుమార్, నరేష్, శ్రీనివాస్, పార్టీ ప్రెసిడెంట్ రమేశ్, యాదగిరి, భిక్షపతి, శ్రీనివాస్ విష్ణు రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్: తెలంగాణ ప్రజలకు ఐదు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో, 6 గంటలకు ఇచ్చే బీజేపీ ప్రభుత్వం కావాలో, నాణ్యమైన 24 గంటలు ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో నిర్ణయించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు కొత్త పృథ్వి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం రాయపో ల్ మండలంలోని ఎల్కల్, బేగంపేట, వీరానగర్, అంకిరెడ్డిపల్లి, వీరారెడ్డిపల్లి, దొడ్లపల్లి, వడ్డేపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు 10 సంవత్సరాల నుండి ఎలాంటి లోటు లేకుండా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని, ఢిల్లీ, నుంచి వచ్చే నాయకులను నమ్మితే ఎన్నో కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, రైతుబంధు మండల అధ్యక్షులు మున్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి,సర్పంచులు శ్యామల కుమా ర్, ప్రవీణ్, చంద్రశేఖర్, మౌలానా, కొమురయ్య, స్వామి, ఎంపీ టీసీలు వెంకటయ్య, ప్రభాకర్, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, మా జీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, ఉపసర్పంచ్ బాబు, సీనియ ర్ నాయకులు ఇప్ప దయాకర్, పాల రామ గౌడ్, మంతూర్ యాదగిరి, సత్యం, బాల్‌నర్స్, మధు, మంజూర్, తీగుల్ల స్వా మి, పెయింటర్ రవి, దయాకర్‌రెడ్డి, నవీన్‌గౌడ్, పాల్గొన్నారు.

నవతెలంగాణ- దుబ్బాక రూరల్: బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డితోనే దుబ్బాక మరింత అభివృద్ధి చెందుతుందని ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీరాములు అన్నారు. శనివారం దుబ్బాక నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఓటు వేస్తారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో ప్రభుత్వ సంక్షేపతకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. చేర్యాల మండలంలోని ఆకునూర్, రాంపూర్, కొత్తదోమ్మట,సుందరయ్య నగర్‌లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వ దించాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014లో సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్‌రెడ్డి, ఉడుముల భాస్కర్ రెడ్డి, మంచాల చిరంజీవులు, చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, డాక్టర్ పరమేశ్వర్, పుర్మ ఆగంరెడ్డి, రఘువీర్, కాటం మల్లేశం, ముస్త్యాల యాదగిరి, బొడిగె రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అధికారం చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠ వేసిందని అభివృద్ధికి పట్టం కట్టేలా గ్రామాలు తీర్మానం చేయాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బెజ్జంకి క్రాసింగ్ గ్రామ ఎన్నికల ప్రచారంలో ప్రజలను విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్, ముత్తన్నపేట, నర్సింహుల పల్లి, పోతారం, చీలాపూర్, చీలాపూర్‌పల్లి, పెరుకబండ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయా గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వాని ంచారు.

బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చేర్యాల

మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్ర చా రం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ మంగోలు చంటి, బూత్ కమిటీ సభ్యులు కాశెట్టి భాగయ్య,తాహెర్,కొట్టే గణేష్, కాట మోహన్, బొంగోని రామచంద్రం, బుట్టి హరీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దుష్ప్రచారం తగదు

నవతెలంగాణ-తొగుట: గత ఉప ఎన్నికల్లో అబద్ధపు మాటలతో గెలిచి నయా పైసా పనిచేయని ఎమ్మెల్యే రఘునందన్ రావు మరోసారి మోసం చేయడానికి కుట్రలు చేస్తున్నారని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. శనివారం వేంకట్రావుపేట ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసేందుకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రూ.5 లక్షల నిధులు మంజూరు చేసి, సెప్టెంబర్ 8న ప్రొసీడింగ్ పత్రాన్ని అందించారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు.

జోరుగా చేరికలు



- వివిధ పార్టీల నుంచి మరో పార్టీల్లో చేరుతున్న నాయకులు
- పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న అభ్యర్థులు
- తమ విజయానికి సహకరించాలని వేడుకోలు








నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్: కాంగ్రెస్, బీజేపీల నుంచి ఎంపీపీ లకావత్ మానస ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం బలునాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ యూత్ మండల యూత్ జనరల్ సెక్రెటరీ మారుపాక గణేష్, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ మూడికే ప్రశాంత్‌తో బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన 40 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు.

నవతెలంగాణ-అక్కన్నపేట: మండలంలోని మంచినీళ్ల బండ, యాటకర్లపల్లి గ్రామం నుంచి 20 మంది ప్రజలు పార్టీ మండల అధ్యక్షులు పెసరి సాంబరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని, మంచినీళ్ల బండను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి గ్రామం లో గొప్ప అభివృద్ధి చేశారన్నారు. ఆయన అభివృద్ధిని మెచ్చి పార్టీలో చేరామన్నారు. ఉపసర్పంచ్ రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్: సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరు బీఆర్ఎస్‌ని ఆదరిస్తున్నారని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం జగదేవపూర్ మండలం బిజీ వెంకటాపూర్ గ్రామ యువకులు 40 మంది కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి వంటేరు ప్రతాప్ రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అభివృద్ధిని చూసి ఆకర్షితులైతున్నారని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి శు భసూచకమన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండలం ఎంపీపీ బాలేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, కో ఆప్షన్ ఏక్బాల్, గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, బీజీ వెంకటాపూర్ సర్పంచ్ నీల మంజుల రమేష్, అంతయా గూడెం సర్పంచ్ సత్యం, మునిగడప ఎంపిటిసి కారింగుల కిరణ్ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు చెక్కల పరమేశ్వర్ చెక్కల నరేష్ నాయకులు చెక్కల రాజు, పోకలబా బు, కరుణాకర్, రఘుపాల్, సుధాకర్ వెంకటేష్, జీవన్, శీను, రూపేష్, రాము,సురేష్, హరీష్, రంగులు, రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్: మండలంలో బీఆర్ఎస్‌కి పెద్ద షాక్ తగిలింది . వర్గల్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, మజీద్ పల్లి మండల సీనియర్ నేత సుధాకర్ రావు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి తూ ం కుం ట నర్సారెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గెలిచిన పలువురిని బీఆర్ఎస్‌లో చేర్చుకొని తనకు పార్టీ తీవ్ర అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్‌లో సుధాకర్ రావుకు సముచిత స్థానం ఉంటుందని, భవిష్యత్తులో వచ్చే అవకాశాల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఎల్‌ఐసి లక్ష్మణ్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, నేతలు రహీం, రాజుగౌడ్, సత్యం, చెన్నయ్య పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీల్లో చేరుతున్నారు. పార్టీలలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలకు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్నారు. తమ విజయానికి సహకరించాలని అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలను వేడుకుంటున్నారు.

నవతెలంగాణ-కోహెడ: మండలంలోని వింజపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు, అడ్వకేట్ అన్నాడి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఆదివారం వింజపల్లి గ్రామంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల కోసం తీసుకొచ్చిన గ్యారంటీలు నచ్చి పార్టీలో చేరుతున్నానని తనతో పాటు మండలానికి చెందిన సుమారు 100 మంది యువకులు పార్టీలో చేరారన్నారు. అదే విధంగా కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు దూలం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 50 మంది, వరికోలు మాజీ సర్పంచ్ ముస్కు వెంకట్ రెడ్డి, వింజపల్లి గ్రామ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి తన అనుచరులు 100 మంది చేరారు. ఏర్రగుంటపల్లి ఉపసర్పంచ్, చిట్యాల కోమురవ్వ మల్లయ్య, యువ నాయకులు నాగు ఆంజనేయులు బీజేపీ నాయకులు సోషల్ మీడియా నాగు ప్రేమ్ చంద్, చిట్యాల రజనీకాంత్, చిట్యాల చంద్రయ్య, శివ, తంగళ్లపల్లి మాజీ ఎంపీటీసీ కత్తి నర్సయ్యలతో పాటు 200 మంది చేరారు. వీరికి హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, సీనియర్ నాయకులు చెట్టి సుధాకర్, కనకా రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట: మండలంలోని దుబ్బ తండా గ్రామం నుంచి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతూ రాజలింగంతో పాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో తండాలు ఏమి అభివృద్ధి చెందలేదని, గిరిజనులను ఎమ్మెల్యే విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, సీనియర్ నాయకులు భూక్య మోహన్ తదితరులున్నారు.

నవతెలంగాణ-చేర్యాల: మండలంలోని కడవేరుగు గ్రామానికి చెందిన చేర్యాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి నర్సయ్య గుప్తాతోపాటు బీఆర్ఎస్ వార్డు సభ్యులు తాళ్లపల్లి రమేష్ గుప్తా, రవ్వ సత్తమ్మ, మున్నూరుకాపు సంఘం నాయకులు నాయకం వెంకటేశం, పిల్లి శ్రీనివాస్, మేస్త్రి సంఘం నాయకులు గదరాజు నరసింహులు, గదరాజు బిక్షపతి,గదరాజు రాకేష్, మడికొండ వెంకయ్య, నరుకుల ప్రబలింగం, నరుకుల వీరయ్య, మైనారిటీ నాయకులతో పాటు 100 మంది బీఆర్ఎస్ యువకులు శనివారం చేర్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి కొమ్మూరి ఆహ్వానించారు.

చేతులు కలిపిన హస్తం నేతలు



- విజయం కోసం ప్రయత్నాలు
- వెనక్కి తగ్గిన గాలి

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలుగా ఉన్న నాయకులు కాంగ్రెస్ అధిష్టానం చొరవతో చేతులు కలిపారు. నర్సాపూర్ నియోజకవర్గం నుంచి టికెట్ కోసం కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డిలు అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే టికెట్ నాకు వస్తుందంటే నాకు వస్తుందని దరఖాస్తు చేసుకున్న నాయకులు ప్రచారం చేసుకున్న నాయకులు వారి వారి వర్గాలతో చర్చించుకున్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని బీసీ సామాజిక వర్గానికి చెందిన గాలి అనిల్ కుమార్‌కు కేటాయించాలని ఆయన వర్గీయులు అధిష్టానానికి పలుమార్లు విన్నవించినట్లు సమాచారం. అయితే ఎట్టకేలకు కాంగ్రెస్ అధిష్టానం నర్సాపూర్ నియోజకవర్గ స్థానానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిని ఖరారు చేసింది. దీంతో గాలి అనిల్ కుమార్ వర్గీయులు నర్సాపూర్ స్థానాన్ని బీసీలకు కేటాయించకుండా రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తికి ఎలా కేటాయిస్తారని నిరసనలు వ్యక్తం చేయడంతో పాటు హైదరాబాదులోని గాంధీభవన్‌ను సైతం ముట్టడించారు. అయినా కాంగ్రెస్ అధిష్టానం ఆవుల రాజిరెడ్డి వైపే మొగ్గు చూపింది. టికెట్ వచ్చిన ఆవుల రాజిరెడ్డి తమకు సమాచారం ఇవ్వడం లేదంటూ నియోజకవర్గంలోని గాలి అనిల్ కుమార్ వర్గీయులు కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్‌ను నామినేషన్ వేయించారు. అయితే ఈ విషయంలో కలుగజేసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ఇరువురిని శనివారం హైదరాబాద్‌కు పిలిపించి గాలి అనిల్ కుమార్ వర్గానికి నచ్చ చెప్పినట్లు తెలిసింది. దీంతో గాలి అనిల్ కుమార్ వర్గీయులు కాంగ్రెస్ అధిష్టానం సూచన మేరకు కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి విజయం కోసం కృషి చేస్తామని అధిష్టానానికి మాట ఇచ్చినట్లు తెలిసింది. రెండు వర్గాలుగా ఉన్న నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు చేతులు కలిపారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు.

బీఆర్ఎస్ నాయకులపై తేనెటీగల దాడి

నవతెలంగాణ-నంగునూరు



బీఆర్ఎస్ నాయకులపై తేనెటీగలు దాడి సంఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. మండలంలోని ఖానాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం పూర్తి చేసుకొని రాగుల మల్లయ్య మామిడి తోట వద్దకు వెళ్ళారు. ఒకేసారి తేనెటీగలు లేచి ఎంపీటీసీ బెదురు తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు చెలికాని మల్లేశం, రచ్చ సిద్ధు,దాసరి రమేష్, ఓ పత్రిక విలేకరిని కరిచాయి. హుటాహుటిన నంగునూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి దగ్గర వుండి ఓపీజీ వైద్య విద్యార్థితో వైద్య సేవలు చేయించారు. ఆసుపత్రిలో వైద్యులు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. ఇద్దరు డిప్యూటేషన్ వెళ్ళారంటూ సమాదానం ఇచ్చారు. మరింత మంది వైద్యులు ఎక్కడ అంటూ రిజిష్టర్ తనిఖీ చేయగా ఐదు రోజుల నుంచి సంతకాలు లేవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్వాహణపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. మెరుగైన వైద్యం కోసం సిద్దిపేటకు తరలించారు.

ఎన్నికలపై ప్రజలకు నమ్మకం, ధైర్యం కల్పించాలి

- మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా
- సిద్దిపేట సిపి.శ్వేతా రెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్: ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరిగేలా ప్రజలకు నమ్మకం కల్పిస్తూ, ఓటు హక్కు వినియోగించుకునేలా ధైర్యాన్ని కల్పించాలని సిద్దిపేట కమిషనర్ శ్వేతా రెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు పై పోలీస్ అధికారులతో పాటు సిబ్బందికి ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు. పోలీస్ సిబ్బంది చేయాల్సిన, చేయకూడని పనులను పై వివరించారు. ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుండి పోలీసుల విధులను గురించి వివరిస్తూ, ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల కమిషన్ కింద పని చేస్తున్నామని గుర్తెరిగి పనిచేయాలన్నారు. పోలీసులు శాంతిభద్రతలు కాపాడడం, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహణ క్రమబద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించాలన్నారు. సరిహద్దు జిల్లాల పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల నేపథ్యం లో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజు, కౌంటింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి తెలియజేశారు. హుస్నాబాద్ ఏసీపీ సతీష్, సీఐ కిరణ్, ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, ఎస్ఐలు మహేష్, వివేక్, పాల్గొన్నారు.

ఎన్నికల వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

టెన్సింగ్ భూటియా ఐపీఎస్

నవతెలంగాణ-దుబ్బాక

జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ భూటియా ఐపీఎస్ శనివారం దుబ్బాక పోలీస్ స్టేషన్, పురపాలిక పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, చెల్లాపూర్‌లో క్రిటికల్ పోలింగ్ కేంద్రాన్ని దుబ్బాక పోలీస్ నోడల్ అధికారి చంద్రశేఖర్, దుబ్బాక సీఐ కృష్ణతో కలిసి సందర్శించారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రం



వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చెక్‌పోస్ట్‌లలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఫ్రీ అండ్ ఫెయిర్ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికలకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని తెలపాలనుకుంటే పోలీస్ ఎన్నికల అబ్జర్వర్ టెన్సింగ్ భూటియా ఐపీఎస్ (8712667309)కి సమాచారాన్ని అందించాలన్నారు. .దుబ్బాక ఎస్ఐ గంగరాజు, ఆర్ఎస్ఐ సాయి ప్రసాద్ తదితరులున్నారు.

వికాస్ హైస్కూల్లో ఇంగ్లీష్ ఫెయిర్

పిల్లలలో సృజనాత్మకత వెలికి తీయడమే ఉద్దేశం

ఇంగ్లీష్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్



విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇంగ్లీష్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని సిద్దిపేట మండల విద్యాధికారి యాదవ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం వికాస్ హై స్కూల్‌లో నిర్వహించిన ఇంగ్లీష్ ఫెయిర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారి భవిష్యత్తు ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్ పెయిర్ కార్యక్రమంలో పాల్గొని మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించారని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున విచ్చేసి తిలకించారు. కార్యక్రమంలో అల్యూమిని ఆర్కిటెక్ కృపా సాయి, పాఠశాల ప్రిన్సిపల్ మధుమోహన్, విజయ్ కుమార్, రోహిత్, రవి తదితరులు పాల్గొన్నారు.

అపతికి సంపత్తి కి వచ్చే నాయకుడు హరీష్ రావు

సుడా చెర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



అపతికి సంపత్తికి వచ్చే నాయకుడు మంత్రి హరీష్ రావు అని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు, బండ చర్లపల్లి చిన్న గుండవెల్లి గ్రామంలో హరీష్ రావుకు మద్దతుగా సుడా చెర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి రామచంద్రరావు, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్‌లు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుల సహకారంతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కేసీఆర్ రైతుల బాధను చూసి 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతు బీమా పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సిద్దిపేట లో హరీష్ రావుకు లక్ష 50 వేల మెజార్టీ రావడం ఖాయమన్నారు. గ్రామ కుల సంఘాలు బిఆర్ఎస్ పార్టీ మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, వీణ దశరథం, రగోతం రెడ్డి, ఎంపిటిసి లతా వెంకట్, ఉప సర్పంచ్ ప్రసాద్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శనైశ్వరుడికి తైలాభిషేకాలు

భక్తులతో కిటకిటలాడిన శంభుగిరి

నవతెలంగాణ-వర్గల్



సిద్దిపేట జిల్లా వర్గల్ విద్యాధరి క్షేత్రంలోని శనైశ్చరాలయంలో శనివారం శని త్రయోదశి మహెూత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా విద్యా సరస్వతీ అమ్మవారికి తెల్లవారుజామునే విశేష అభిషేకాలు నిర్వహించారు. పూజల అనంతరం శనైశ్చరాలయంలో స్వామివారికి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి శనిత్రయోదశి వేడుకలకు అంకురార్పణ చేసి, వేడుకలను ప్రారంభిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. శని దోష నివారణ కోసం శనైశ్చరుడికి పూజలు నిర్వహించేందుకు భక్తులు బారులు తీరారు. ఆలయ మండపంలో సామూహిక శని పూజలు నిర్వహించారు. ధనస్సు, మిథున, కుంభ, మకర తదితర రాశుల వారు దోశ నివారణ పూజలు చేశారు. పూజల అనంతరం భక్తులు శనైశ్చరుడికి తైలాభిషేకాలు నిర్వహించి దోష నివారణ చేసుకున్నారు. ఈ సందర్భంగా క్షేత్రంలోని విద్యా సరస్వతీ, స్వయంభు శంభులింగేశ్వరాలయాలను భక్తులు దర్శించుకున్నారు.

వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం, నిలిచేది బీఆర్ఎస్ పార్టీ

నవ తెలంగాణ-గజ్వేల్



బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అద్భుతంగా ఉందని రాష్ట్ర రైతుబంధు సమితి సభ్యులు దేవి రవీందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండే మధులు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన బాధలు, కష్టాలు ప్రజలకు తెలుసన్నారు. అప్పుడే వాటిని మరిచిపోయి ప్రజలు కాంగ్రెస్ బీజేపీ పార్టీలను ఆదరిస్తారనుకోవడం అత్యాశ అవుతుందన్నారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా ప్రజలతో వారి కష్టా సుఖల్లో పెనవేసుకొని విడదీయరాని బంధాన్ని బీఆర్ఎస్ ఏర్పరచుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కొలుగురు ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రజినీకాంత్, పురం అనిల్ నాగరాజు పాల్గొన్నారు...

బైక్ అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కొండపాక



మండలంలోని తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారిపై బైక్ అదుపు తప్పి ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం జరిగింది. పెద్దకొడురు గ్రామానికి చెందిన కోనేటి రాజు (30) హైదరాబాద్ వెళ్తుండగా తిమ్మారెడ్డిపల్లి శివారులో వినాయక కాలేజీ వద్ద బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు. దాంతో వారికి గాయాలవడంతో 108 అంబులెన్స్‌లో సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

బీఆర్ఎస్‌కు అధికారమిస్తే అందరూ గోసపడుతారు

నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర సాధన అకాంక్షలను తుంగలో తొక్కి కేవలం స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల అత్మగౌరవాన్ని అణచివేతకు గురిచేసి పరిపాలన చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి మళ్లీ అధికారమిస్తే అందరూ గోసపడుతారని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరీ మురళీ విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేధిక టీఎస్ డీఎఫ్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య బస్సు యాత్రలో ఓటు ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆకునూరి మురళీ మాట్లాడారు దేశంలో అన్ని రాష్ట్రాలకంటే తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలల్లో కనీస సౌకర్యాల్లేక విద్య వ్యవస్థ అధ్వానంగా



మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక కన్వీనర్ ప్రో వినాయక్ రెడ్డి కాకతీయ రిటైర్డ్, సమన్వయకర్త నైనాల గోవర్ధన్, ప్రొ.పద్మజా షా రిటైర్డ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం, ప్రొ.లక్ష్మీనారాయణ సెంట్రల్ యూనివర్సిటీ, శంకర్ దళిత బహుజన ఫ్రంట్ కన్వీనర్, మహేష్ పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ప్రో. రమ ఎన్ఐటి, జనార్ధన్ తె.రా ప్రజాస్వామ్య వేదిక నాయకులు, బామండ్ల రవి కుమార్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొగుట

లింగాపూర్ గ్రామానికి చెందిన తొంట పోచయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. శనివారం కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తగరం అశోక్ యాదవ్ రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రయ్య, ఏఎంసి డైరెక్టర్ సంతోష్, కొత్తపల్లి రామస్వామి, భాను, కర్ణాకర్, గణే ష్, యాదగిరి, కిషన్, సురేష్, రమేష్, కుమార్, మల్లేశం, అంజయ్య ఉన్నారు

దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి



నవ తెలంగాణ-సిద్దిపేట : జిల్లా ప్రజలకు మంత్రి హరీశ్‌రావు దీపావళి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినాన్ని వేడుకగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, చిన్నపిల్లలు కాకరొత్తులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకునేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. ఆ లక్ష్మీ నారాయణుని అనుగ్రహముతో అందరికి శుభం చేకూరాలని, సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి హరీష్‌రావు అన్నారు.

ప్రభాకర్ రెడ్డిపై దుష్ప్రచారం తగదు

నవతెలంగాణ-తొగుట : గత ఉప ఎన్నికల్లో అబద్ధపు మాటలతో గెలిచి నయా పైసా పని చేయని ఎమ్మెల్యే రఘునందన్ రావు మరోసారి మోసం చేయడానికి కుట్రలు చేస్తున్నారని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. శనివారం వేంకట్రావుపేట ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసేందుకు ఎంపీ ప్రభాకర్ రెడ్డి రూ.5 లక్షల నిధులు మంజూరు చేసి, సెప్టెంబర్ 8న ప్రొసీడింగ్ పత్రాన్ని అందించారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు.

నవధాన్యాలతో దీపజ్యోతి చిత్రీకరణ



నవతెలంగాణ-గజ్వేల్ : అందరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని కోరుకుంటూ దీపజ్యోతి చిత్రాన్ని నవధాన్యాలతో అద్భుతంగా చిత్రించి శనివారం రామకోటి కార్యాలయంలో గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సారి నానాలతోను, అక్షంతలతోను, సాబుదానతోను, ఈ సంవత్సరం నవధాన్యాలతో చిత్రించానన్నారు. దుష్ట శక్తులను పారద్రోలి కొంగొత్త జీవితానికి స్వాగతం పలికే వెలుగుల రోజే దీపావళి పండుగ అన్నారు.

మంత్రిపై వ్యాఖ్యలు అర్థరహితం

ఎమ్మెల్యే మాణిక్యరావు

నవ తెలంగాణ జహీరాబాద్



'మంత్రి హరీశ్‌రావుపై వ్యాఖ్యలు అర్థరహితం. గంగిరెద్దుల వారు సంక్రాంతి పండుగకు వచ్చినట్లు ఎన్నికల ముందు వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన నాయకులు జహీరాబాద్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసిన మంత్రి హరీశ్‌రావు గురించి మాట్లాడడం హాస్యాస్పదం' అని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాల యంలో టిఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తనివిర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ నియోజకవర్గ అబ్జర్వర్ దేవి ప్రసాద్తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేశామో ప్రజలకు తెలుసన్నారు. జహీరాబాద్ గురించి స్థానికేతరులు మాట్లాడం ఎంతవరకు సమంజసమన్నారు. మంత్రి హరీశ్‌రావుతో అన్ని విధాలా లాభాలు పొందిన నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం మంచి పరిణామం కాదని హెచ్చరించారు. తమ నాయకులు కార్యకర్తలు తిరగబడితే ఎవరూ జహీరాబాద్ పులిమేరలో కనిపించరని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు షేక్ ఫరీద్, రాములు నేత, అబ్దుల్లా, అక్రమ్, మోతిరాం, బండి మోహన్, మహమ్మద్ మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ నిధులను దోచుకుపోతున్న మంత్రి హరీశ్‌రావు



– బీఎస్పీ అభ్యర్థి జంగం గోపి

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం నుంచి నిధులను, వనరులను మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటకు దోచుకుపోతున్నాడని బీఎస్పీ భ్యర్థి జంగం గోపి అన్నారు. శనివారం జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిధులను మంత్రి దోచుకుపోతున్నా ఇక్కడి బీఆర్ఎస్ నాయకులు, విపక్షాలు నోరు మెదపకపోవడంతో బాధాకరమన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాణిక్‌రావు బలహీనంగా ఉండటంతో హరీశ్‌రావు చెప్పినట్లు ఆడుతున్నారని విమర్శించారు. తన కుటుంబ సభ్యులను కూడా చూసుకోలేని దయనీయ పరిస్థితుల్లో చంద్రశేఖర్ ఉన్నారని అన్నారు.

మనసున్న మహారాజు సురేష్‌శెట్కార్



నవతెలంగాణ కంగ్టి

నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ అధిష్టానం స్థానిక మాజీ ఎమ్మెల్యే సురేష్‌కుమార్‌షెట్కార్‌కు కేటాంచినా అనూహ్యంగా ఆయన తనకు కేటాయించిన బీఫామ్ శుక్రవారం పట్లోళ్ల సంజీవ్‌రెడ్డికి ఇస్తున్నట్లు ప్రకటించారని, దగ్గరుండీ నామినేషన్ వేయించడం ఆయన మంచితనానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంటున్నారు. తన సత్తాతో అధిష్టానం దగ్గర టికెట్ తెచ్చుకున్నప్పటికీ ఇద్దరు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే తప్పకుండా కాంగ్రెస్ గెలుస్తుందని భావించి ఆయనకు మద్దతు ఇస్తున్నారని పేర్కొంటున్నారు. మోసపూరిత ప్రచారాలు చేస్తూ గెలుస్తామంటున్న బీఆర్ఎస్ పార్టీని ఓడించడానికి ఒక్కటయ్యారని అంటున్నారు. పి.సంజీవరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నారాయణఖేడ్ తాలూకా కురుమ సంఘం యువత అధ్యక్షులు లోండే నర్సింలు కోరారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తీకి చెందిన అభయ్ కుమార్ గత కొన్ని రోజులుగా డెంగ్యూ, మలేరియాతో బాధపడుతున్నారు. తన జీతం హాస్పిటల్‌కు ఖర్చయింది. ప్రస్తుతం అతని దగ్గర డబ్బులు లేకపోవడంతో చికిత్స ఖర్చుల నిమిత్తం బొల్లారం బిజెపి పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి వారిని పరామర్శించి రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఎలాంటి ఆందోళన పడవద్దని ఎప్పుడూ ఏ సమస్యా వచ్చినా తాను వారి సమస్య కు పరిష్కారం చూపుతాయని ఆయన అన్నారు.

సిరిపురలో కాంగ్రెస్‌లో చేరికలు



నవ తెలంగాణ హత్నూర

నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకురాలు చిలుముల సూహాసినీరెడ్డి సమక్షంలో సిరిపుర గ్రామంలో ఎంపీసీటీ లక్ష్మి భీంలనాయక్, మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి గారి సావిత్రమ్మ, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డిగారి రామ్ రెడ్డి, బుచ్చిరెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు వార్డ్ మెంబర్లు, 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యకమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.హకీమ్,మండల పార్టీ మాజీ అధ్యక్షులు కిష్టయ్య, దౌల్తాబాద్ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, గుండ్ల మాచనుర్ సర్పంచ్ జయంతి శశిధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్ అలీ, నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భిక్షపతి గౌడ్, అసిఫ్ హుస్సేన్, శ్రీనివాస్,హాజీ,తదితరులు పాల్గొన్నారు.

సేవకుడిగా పని చేస్తా



నవతెలంగాణ-సంగారెడ్డి

సేవకుడిగా పని చేస్తానని, తనను గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం సంగారెడ్డి మండలంలోని కొత్లాపూర్, గుడితండా, హనుమాన్‌నగర్, దాసుగడ్డ తండా, గౌడిచర్ల గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. వివిధ గ్రామాల ప్రజలు చింతా ప్రభాకర్‌కు డప్పు చప్పుళ్ళ, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ మీ ఆశీర్వాదం.. మద్దతు నా ఆరోగ్యం అని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలు దేశానికి ఆదర్శమయ్యాయని అన్నారు. అందుబాటులో ఉండని వ్యక్తులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి సునీత మనోహర్ గౌడ్, సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ – పటాన్‌చెరు

జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా మామిడిపల్లి, మండలంలోని లక్డారం గ్రామాలలోని ఉన్నత పాఠశాలల్లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శనివారం నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిళ్ళు, రబ్బర్లు, షార్పనర్లు, స్కేళ్ళను పంపిణీ చేసింది. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎస్టేట్ అధికారి డీవీఏ మోహన్ నేతృత్వంలో, ఐటీసీ భద్రాచలం పేపర్ బోర్డ్స్ సౌజన్యంతో, 2013 నుంచి ఆయా పాఠశాలల్లో గీతం నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న విషయం విదితమే. వినియోగించిన కాగితం పునర్ వినియోగం ప్రాముఖ్యత, విలువైన సహజ వనరుల సంరక్షణ, వ్యర్థాల పునరుత్పత్తి వంటి అంశాలను గీతం రెసిడెంట్ డైరెక్టర్ వివరించారు.క్లాస్మేట్ నోట్ బుక్స్, స్టేషనరీ సామగ్రిని తమ చిట్టి చేతుల్లో పట్టుకుని ఆయా పాఠశాలల విద్యార్థులు ఫోటోలకు ఫోజులివ్వడంతో పాటు కొత్త వాటిని ఉత్సాహంతో పలకరించడం కనిపించింది. గీతం వర్సిటీ యాజమాన్యం, విద్యార్థుల ఉదారతను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రశంసించారు. గీతం లోని ఈ-క్లబ్, జాతీయ సేవా కార్యక్రమం (ఎన్ఎస్ఎస్), వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ (వీడీసీ)లు సంయుక్తంగా నిర్వహించిన ఈ పుస్తక వితరణ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్ర కుమార్, స్టూడెంట్ లెఫ్ట్ డిప్యూటీ డైరెక్టర్ జియో సిరిల్, ఈఈసీఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.నరేష్ కుమార్, వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ ప్రతినిధులు టీనూ నందకిషోర్, పార్థసారథి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

అట్టహాసంగా బీఆర్ఎస్ రోడ్‌షో



నవతెలంగాణ రామచంద్రాపురం

దశాబ్ద కాలం పాటు ప్రజలను పట్టించుకోని ప్రతిపక్షాలు నేడు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఉదయం రామచంద్రాపురం డివిజన్ పరిధిలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌పై రాష్ట్ర ప్రజలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారం తెలంగాణగా తీర్చిదిద్దడంతో పాటు దేశానికి ఆదర్శంగా నిలిపామన్నారు. కాంగ్రెస్ అంటేనే నయవంచనకు మోసానికి చిరునామా అని, కేసీఆర్ అంటే నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి పార్టీ మేనిఫెస్టోను వివరించారు.డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. కాలనీలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ వార్డు సభ్యురాలు



నవ తెలంగాణ – అమీన్‌పూర్ : అమీన్ పూర్ మున్సిపాలిటీలోని మాజీ వార్డు సభ్యురాలు, బీఆర్ఎస్ నాయకురాలు వగ్గు పద్మ కృష్ణయ్య , రాఘవేంద్ర కాలనీ కో–ఆపరేటివ్ సొసైటీకి చెందిన అమీన్పూర్ శ్రీనివాస్ వందమంది కార్యకర్త లతో శనివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పద్మ క్రిష్ణయ్య, శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్ జహంగీర్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు ప్రవీణ్ నేత, పార్టీ ప్రధాన కార్య దర్శి రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, కోశాధి కారి సుధాకర్ యాదవ్, నాయకులు ఈశ్వర్ రెడ్డి విజయ్,సురేష్ నాయక్, బిల్లీ శ్రీనివాస్ యాదవ్, చుక్కారెడ్డి, గోపాల్ రెడ్డి, జయవర్ధన్, మహిపాల్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ప్రసాద్, అప్పారావు, రవీందర్ రెడ్డి,సదుల మల్లేష్, సుదర్శన్, సతీష్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, రాము,సుజయ్, శ్రీధర్, జంగయ్య హనుమంతు, మహేష్ పాల్గొన్నారు.

బాబుమోహన్‌వి నిరాధారమైన వ్యాఖ్యలు



నవతెలంగాణ మునిపల్లి

అందోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ఓడిపోతానన్న భయంతో బీజేపీ అభ్యర్థి మాజీ మంత్రి బాబుమోహన్ నిరాధారమైన వ్యాఖ్యలు చేశారని మునిపల్లి మండల భారాస పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ ఆరోపించారు. మండలంలోని అంతారం గ్రామంలో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌పై బాబుమోహన్ చేసిన వ్యాఖ్య లు చూస్తుంటే అతడిలో ఓటమి భయం, నిరాశ కనిపిస్తున్నదని ఎద్దేవా చేశారు. బాబు మోహన్ నిబద్ధతో పనిచేసి ఉంటే 2018 ఎన్నికల్లో రెండు శాతం లోపు ఓట్లకు ఎందుకు పరిమితమయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో ఇటీవల కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలు సైతం అభివృద్ధి చెందాయని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల పథకాన్ని నియోజక వర్గానికి తీసుకొచ్చింది ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కాదా అని ప్రశ్నించారు.

కాలనీలలో ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రచారం



నవ తెలంగాణ – అమీన్ పూర్

సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సమగ్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని రెయిన్ బో మెడోస్ కాలనీ, మున్సిపల్ పరిధిలోని తులసి వనంలో కాలనీలలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

జీఎంఆర్ గెలుపు అభివృద్ధికి తోడ్పాటు



నవతెలంగాణ జిన్నారం

జిన్నారం మండలం లక్ష్మీపతి గూడెం గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ ఆధ్వర్యంలో జిన్నారం మండల బీఆర్ఎస్ శ్రేణులు పటాన్చెరు ఎమ్మెల్యే మైపాల్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ మాట్లాడుతూ గూడెం మహిపాల్ రెడ్డి గెలుపుతో అభివృద్ధికి మరింత తోడ్పాటును నేడు పటాన్చెరువు నియోజకవర్గం ప్రజలందరూ కోరుకుంటున్నారన్నారు. ఈ జిన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేష్, మండల బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ –కొండాపూర్ : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం మల్కాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మల్కాపూర్ సొసైటీ చైర్మన్ పవన్ కుమార్, ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ సొసైటీ చైర్మన్ వీరేశం, మండల నాయకులు శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ అనిల్, రాజా గౌడ్, దేవేందర్, భాస్కర్, మౌలానా, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ మునిపల్లి : మండలంలోని కంకోల్ గ్రామానికి చెందిన వడ్డే కులస్థులు శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో యాభై మంది కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాజులు మనతో ఉంటే విజయం మనదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా అందరూ లబ్ధి పొందుతారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వడ్డే కులస్తులు మాట్లాడుతూ కాంగ్రెస్ విజయానికి మేము అందరం కృషి చేస్తామని అన్నారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY.

O.S.NO. 469 OF 2022

Between

Meghavath Laxman (died) per L.Rs.
Meghavath Radha Bai and others,
...Plaintiffs

And

The Tahsildar, Kandi and others,
...Defendants.

To
Whomsoever it may concern.

WHEREAS the plaintiff filed the above case seeking the relief of declaration. The case is posted to 24-11-2023 at 10:30 A.M if any person having any interest or objection may appear on the said date either in person or through pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //

P. RANJITH KUMAR,
P. SARITHA,
Advocates, Sangareddy,
Telangana State - 502 001.
Cell No. 9441648012.

CHANGE OF NAME

I JYOTHIRMAI POTHULA @ CHOPPARAPU JYOTHIRMAI W/o CHOPPARAPU SUBRAHMANYAM Aged 40 Years, R/o 12-61, Pothireddy Pally, Sangareddy Mdl & Dist, T.S. I have Change My Name from JYOTHIRMAI POTHULA W/o CHOPPARAPU SUBRAHMANYAM To CHOPPARAPU JYOTHIRMAI W/o CHOPPARAPU SUBRAHMANYAM. For All Future Purpose.

PUBLIC NOTICE

TO
WHOMSOEVER IT MAY CONCERN

All the General Public may please take notice that my client N. RAMA RAJU, S/o Late N. NARAYANA SWAMY, aged about 41 years, Occupation: Private Employee, Resident of Flat No.305, Madhavanagar Colony, Sairanga Theatre, Miyapur, Serilingmapally Mandal, Rangareddy District, Telangana State is intending to purchase Agriculture Land admeasuring Ac.0-05 Gts. out of total land admeasuring Ac.0-10 gts. in Sy.Nos.408/ఇ3, situated at Khazipalle(V),Jinnaram Mandal, Sangareddy District, Telangana State .

In this connection, take notice that if there is/are any objections from any legal heirs/agreement holders/any interested persons bank/or any claims/objections for the above said transaction mentioned therein, can approach the undersigned or my clients with objection/objections if any within Fifteen days from the date of this Paper Publication Notice.

Place: Hyderabad
Date: 12-11-2023

(D. SHAILAJA)
Advocate
Mobile.No.9347037605/9550441344
ASN Murthy Advocate
Office, Opp.Siri Dental Hospital,
Allwyn X Roads, Miyapur,
Hyderabad, Telangana State

కలిసి కట్టుగా ప్రజల్లోకి వెళ్దాం

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ - పటాన్‌చెరు

'మనల్ని మోసం చేసిన రెండు పార్టీల కుతంత్రాలను ప్రజలకి వివరిస్తూ చైతన్యవం తుల్ని చేయాలి. అందరం కలిసికట్టుగా ప్రజల్లోకి వెళ్దాం' అని పటాన్‌చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం మండలంలోని చిట్కుల్ గ్రామంలో బీఎస్పీ ముఖ్య కార్యకర్తలు, కార్యవర్గ సమావేశంలో మధు మాట్లాడుతూ రెండు పార్టీలు మనల్ని మోసం చేశాయన్నారు. ఎవరు అధైర్య పడవద్దని పార్టీలు మోసం చేసినా ప్రజలంతా మనవైపే ఉన్నారని తెలిపారు. ఈ ఎన్నికలలో మనం విజయ ఢంకా మోగించడం ఖాయమని భరోసా ఇచ్చారు. నా కోసం ఈ 19 రోజులు మీ పూర్తి సమయాన్ని కేటాయించి విస్తృతంగా ప్రజల్లోకి మన ఆత్మ గౌరవ నినాదాన్ని బహుజన వాదాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. 19 రోజులు మీరు కేటాయించి గెలిపిస్తే మీ భవిష్యత్తుకు నాదీ పూచి అని హామీ ఇచ్చారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ పోరాటానికి తాము అండగా ఉంటామని పలువురు బీఎస్పీలో చేరారు. ఐనోల్, మాధారం గ్రామాలు, వివిధ గ్రామాల నుండి పలు పార్టీలకి చెందిన సుమారు100 మంది బీఎస్పీలో చేరారు.

పటాన్‌చెరు బీజేపీలో ముసలం

- కనీస గౌరవంలేని చోట ఎందుకు ఉండాలి?
- బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్‌గౌడ్ అల్టిమేటం

నవతెలంగాణ-పటాన్ చెరు



'గత 20 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉన్నా. ప్రజా సమస్యలపై కల్మషం లేకుండా, స్వలాభంచూసుకోకుండా రాజకీయ జీవితం కొనసాగిస్తు న్నా. అలాంటి తమను బెదిరిస్తుంటే... గౌరవం లేనిచోట ఎందుకు ఉండాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్‌గౌడ్ ఆవేదన చెందారు. శనివారం మండలంలోని ఇస్నాపూం"లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 'ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి గౌరవప్ర దంగా, హుందాతనంగా వ్యవహరించాలి తప్ప సహనం కోల్పోయి క్రమశిక్షణకు, ధర్మరక్షణకు మారుపేరుగా నిలిచిన బీజేపీ సంస్కృతిని దెబ్బతీసే విధంగా తనను, పార్టీ క్యాడర్‌ను దూషిస్తే ఇంతకాలం భరిం చాలన్నారు. కార్యకర్తలతో పని చేయించుకోవాలంటే బెదిరించడం కాద"ని, పార్టీ సిద్ధాంతాలను వివరించి పని చేయించుకొని ఫలితం రాబ ట్టా లని సూచించారు. ఈ ఘటనలపై అధిష్టానం వెంటనే స్పందించి రెండు రోజుల్లో తేల్చాలని, లేనిపక్షంలో తనదారి తాను చూసుకునే విధంగా భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన అల్టిమేటం జారీ చేశారు.

ప్రచార రథాలకు ఆల్టరేషన్ సర్టిఫికేట్ తప్పనిసరి

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్.

నవతెలంగాణ-సంగారెడ్డి



సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచార రథాలను ఆల్టరేషన్ చేసుకున్న ప్రతి వాహన యజమాని సంబంధిత మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నుంచి అనుమతి పొందిన సర్టిఫికేట్‌ను ఆ వాహానానికి అతికించాలని, ఆ వాహనంలో డి.జె. ఏర్పాటు చేసు కోవడానికి డీఎస్పీల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. డి.జె సౌండ్ పరిమిత లిమిట్‌లో పెట్టుకోవాలని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంగిస్తే ఆ వాహానాలను, డి.జెలను సీజ్ చేస్తామన్నారు.

ఎన్నికల ప్రక్రియ పరిశీలనకు అధికారుల నియామకం

నవతెలంగాణ-సిద్దిపేట: తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023 సందర్భంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా జనరల్ అబ్జర్వర్లుగా ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులు మన్మోహన్ ప్రసాద్ 42-గజ్వేల్‌కు (7013979662), జయశ్రీ ఎన్ భోజ్ 32-హుస్నాబాద్,33- సిద్దిపేట (9398946203)ను నియమించినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. జిల్లా పోలీస్ అబ్జర్వర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సోనం టెన్జింగ్ భూటియా (8712667306), ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లుగా డాక్టర్ ఏ. వెంకటేష్ బాబు 32-హుస్నాబాద్, 33-సిద్దిపేట(6300546802), వివేక్ కుమార్ సిన్హా 41- దుబ్బాక, 42-గజ్వేల్ (6300547637) నియమించిందని తెలిపారు. వారు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు సిద్దిపేట హరిత మినర్వ టూరిజం హెూటల్లోని ఫస్ట్ ఫ్లోర్ లో గల వారి కార్యాలయంలో అందుబాటులో ఉంటారనీ, ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు చేయాలన్న వారి ఫోన్ నెంబర్లకు లేదా నేరుగా హరిత మినర్వా టూరిజం హెూటల్లో సంప్రదించవచ్చునీ తెలిపారు.

ప్రలోభాలకు లొంగొద్దు

- ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల వేళ ప్రజలలో నమ్మకాన్ని, ధైర్యాన్ని నింపడంలో పోలీసులు కీలక పాత్ర వహించాలని, అక్రమ మద్యం, డబ్బు సరఫరా జరగడానికి వీలులేదని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. శనివారం గీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల బందోబస్తు, పోలింగ్ ముందు రోజు, పోలింగ్‌డే రోజు నిర్వహించాల్సిన విధుల గురించి జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అవగాహన కల్పించారు. ఫ్రీ అండ్ ఫేర్ ఎలెక్షన్స్ మన మొదటి కర్తవ్యమని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్క పోలీసు అధికారి బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్‌డే రోజు పోలీస్ అధికారులు, సిబ్బంది చేయాల్సిన, చేయకూడని పనులను గురించి వివరిస్తూ, యస్.హెచ్.ఒ.లకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో పోలీసులుగా మన భాధ్యత ఎంతగానో ఉందన్నారు. ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికలకు సంభందించి తమ పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్ని పోలింగ్ లోకేషన్స్, ఎన్ని పోలింగ్ కేంద్రాలున్నాయని, ఆయా గ్రామాలలో జరిగే ప్రతి విషయం యస్.హెచ్.ఒ. నుండి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యం, యువతకు క్రికెట్ కిట్ లు మొదలగు ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో



ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభాపెట్టే ఎలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై యం.సి.సి ఉల్లంగన కేసులు నమోదు చేయాలని అన్నారు. ఎలెక్షన్ విధులకు వచ్చే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, వారికి ఫుడ్, అకామిడేషన్ సరిగ్గా వున్నప్పుడే వారు మరింత సమర్ధవంతంగా పనిచేస్తారన్నారు. అనంతరం యస్.హెచ్.ఒ. ల వాహనాలను తనిఖీ చేస్తూ, ఎన్నికలు సమీపిస్తున్న వేల వాహనాలు ఫుల్ కండిషన్ లో వుండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలగకుండా, అన్నిరకాలుగా సంసిద్ధంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో అదనపు.ఎస్పీ డా.పి. అశోక్, పటాన్ చెర్వు డియస్పి పురుషోత్తం, డి.టి.సి. డియస్పి రవీందర్ రెడ్డి, యస్.బి ఇన్స్పెక్టర్ శివలింగం, విజయ్ కృష్ణ, జిల్లా ఇన్స్పెక్టర్స్, యస్.ఐ.లు, ఐ.టి. సెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సమష్టిగా విధులు నిర్వర్తించాలి

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మరింత అప్రమత్తంగా ఉండి, సివిల్ పోలీసులతో కలిసి సమష్టిగా విధులు నిర్వర్తించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత అన్నారు. శనివారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో కేంద్ర బలగాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలకు దీపావళి పండుగ శుభాకాంక్షలను సిపి.శ్వేత రెడ్డి తెలియజేశారు. అనంతరం కేంద్ర బలగాలతో మాట్లాడుతూ ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో ముఖ్యపాత్ర వహించాలన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి దేశ బార్డర్ నుంచి వచ్చిన కేంద్ర బలగాలు సమిష్టిగా సివిల్ పోలీసులతో కలసి విధులు నిర్వహిస్తున్నారన్నారు. కేంద్ర బలగాలు విదేశీ శత్రుమూకలతో పోరాడుతూ దేశాన్ని దేశ ప్రజలను రక్షిస్తున్నారన్నారు. క్రిటికల్ నార్మల్ పోలింగ్ కేంద్రాల గురించి సమీక్ష నిర్వహించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు గురించి



అధికారులకు తగు సూచనలు చేశారు. బైండోవర్ సీజ్ చేసిన డబ్బులు నాన్ బెలబుల్ వారెంట్ ఎగ్జిక్యూటివ్ ప్రైవేట్ గన్స్ డిపాజిట్ ఫ్లాగ్ మార్చ్ ఎన్ఫోర్స్మెంట్ వర్క్ గురించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. హుస్నాబాద్ ఏసీపి సతీష్, సీఐ కిరణ్, ఎస్ఐలు మహేష్, వివేక్, తిరుపతి పాల్గొన్నారు.

భేల్ భవన్స్‌లో దివాలీ సమ్మేళనం

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని భేల్ టౌన్షిప్ భారతీయ విద్యా భవన్ పబ్లిక్ స్కూల్లో దివాలీ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో దీపావళి పండుగ పురస్కరించుకొని మేళా నిర్వహిస్తారు. ఈసారి జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ భవన్స్ వైస్ చైర్మన్ గోపాలకృష్ణన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో చదువుతోపాటు ఇతర రంగాలలో కూడా నైపుణ్యం సాధించేందుకుగాను భవన్స్ యాజమాన్యం విద్యార్థులకు ప్రత్యేకమైన బోధన కల్పిస్తున్నదని అన్నారు. విద్యార్థులు తమ కాళ్లపై తాము నిలిచేలా సత్తా చాటే విధంగా దృఢంగా తయారు అవ్వాలని ఆయన సూచించారు. వివిధ రకాల స్టాళ్ల ను ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఆటలు, స్నాక్స్, డ్రింక్స్, ఎంటర్టైన్మెంట్ సంబంధించినవి మేళాలో ప్రదర్శనగా ఉంచారు. భేల్ టౌన్షిప్ మరియు చుట్టుపక్క ప్రాంతాలకు చెందిన అనేకమంది తమ పిల్లలతో కలిసి ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు విచ్చేశారు. ఈ





సందర్భంగా విద్యార్థులు చేసిన కళా ప్రదర్శన అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంగరంగ వైభవంగా మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం పై స్థానికులు పాఠశాల యాజమాన్యాన్ని ఎంతగానో పొగిడారు. భేల్ కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఉమా, వైస్ ప్రిన్సిపాల్ శ్రీవాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకే ఏఐటీయూసీ మద్దతు

నవతెలంగాణ-రామచంద్రాపురం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఏఐటీయూసీ మద్దతు అని జిల్లా అధ్యక్షులు సాయిలు తెలిపారు. రామచంద్రపురంలోని భేల్ టౌన్షిప్‌లో ఏఐటీయూసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు సాయిలు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ హాజరై ప్రసంగించారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఏఐటీయూసీ మరియు అనుబంధ సంస్థలు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ వంతు కృషిగా ప్రజల వద్దకు వెళ న్నామని అన్నారు. జిల్లాలో నిలుచున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తాము గెలిపించుకునేందుకు పూర్తిగా రంగంలోకి దిగనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివశంకర్, ప్రవీణ్, శంకరయ్య, జ్యోతి, బాబు, నాగరాజు, లక్ష్మణ్, నారాయణ గౌడ్, సుధాకర్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు మద్దతు



రామచంద్రాపురం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మెకు శనివారం ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కార్యదర్శి వెంకటరాజ్యం, మంజుల, కల్పనా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

బీరంగూడలో బీఆర్ఎస్ రోడ్ షో

- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజలందరూ ఆలోచించి అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ సండే మార్కెట్ నుండి జయలక్ష్మి నగర్, లక్ష్మీ సాయి మెడోస్, వందనపురి కాలనీ మీదుగా బాలాజీ కన్వెన్షన్ సెంటర్ వరకు మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ అమీన్పూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి రూ.150 కోట్లతో



అభివృద్ధి చేసినట్లు తెలిపారు. బీరంగూడ నుండి కృష్ణారెడ్డి పేట మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు 65 కోట్లతో రహదారిని విస్తరించినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మవద్దని కోరారు. తనకు ఓట్లు వేసి గెలిపించాలనికోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సతీష్‌ను గెలిపిద్దాం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామాలను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను ప్రతి ఒక్కరూ ముందుండి గెలిపించుకుందామని సర్పంచ్ బత్తిని సాయిలు అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బత్తిని సాయిలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్, సీఎం కేసీఆర్ గెలిస్తేనే పేద వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, పేసర్ శ్రీనివాస్, కడవేరుపు రాజేంద్ర ప్రసాద్, సున్నపు నాగయ్య, మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ అరవింద, వంగ మల్లారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజిరెడ్డి, గంగారవేణి విరమల్లు పాల్గొన్నారు.

వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలి

నవతెలంగాణ-గజ్వేల్



రాష్ట్రంలో వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని గజ్వేల్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి నీరుడు స్వామి అన్నారు. శనివారం ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కొరకు యువకులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయలేదన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం ఇండిపెండెంట్‌గా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానన్నారు. గజ్వేల్‌లో పుట్టి పెరిగి మీలో ఒకడిగా మీతోనే తిరుగుతూ ప్రజల మధ్యలోనే ఉంటూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానన్నారు.

కట్టెకాలే వరకు బీఆర్ఎస్ లోనే ఉంటా

నవతెలంగాణ-దుబ్బాక



20 ఏళ్లుగా గులాబీ జెండాను గుండెల నిండా పెట్టుకున్న తనను ఎవరూ కొనలేరని, కట్టె కాలే వరకు బీఆర్ఎస్ లోనే ఉంటానని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు తీపిరెడ్డి మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం దుబ్బాకలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేయవద్దని ఎమ్మెల్యే రఘునందన్ రావు సోదరుడు తనకు ఫోన్ చేసి బీజేపీకి సపోర్ట్ చేయాలని కోరినట్లు తెలిపారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని, బీఆర్ఎస్‌ను వీడేది లేదన్నారు. బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ యూత్ అధ్యక్షుడు దొమ్మాట భూపాల్, గన్నె దినేష్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో పాడిపశువు మృతి

నవతెలంగాణ-అక్కన్నపేట



మండలంలోని జనగామ గ్రామంలో విద్యుత్ ఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. జనగామకు చెందిన మౌటం భగత్ యువరైతు పాడి పశువులపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో రూ: 60వేల విలువ గల పశువు మృతి చెందిందని గ్రామస్తులు ముద్ర బోయిన శ్రీనివాస్, ఆనంతోజు సదానందం తెలియజేశారు. పశుపోషణపై ఆధారపడిన భగత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

హరీశ్‌రావుకు మెజార్టీ కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సిద్దిపేట



స్థానిక పాత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంత్రి హరీశ్ రావుకు 1.50 లక్షల మెజార్టీ రావాలని ప్రత్యేక పూజలు బీఆర్ఎస్ నాయకులు పుల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెరుగు రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నందిని శ్రీనివాస్, గంప శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు బచ్చు రమేష్, పోశెట్టి శ్రీకాంత్, యాద శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి, నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంతోష్, కూర బద్రి, పుల్లూరి శశాంక్, వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, అర్వపల్లి హరికిరణ్, ప్రధాన కార్యదర్శి చకిలం రవి, కోశాధికారి బూరుగు వేణుగోపాల్, శ్రావణ్ పాల్గొన్నారు.

అసెంబ్లీ అభ్యర్థులకు అధిష్టానం బుజ్జగింపు

రంగంలో దిగిన పార్టీల నాయకత్వం

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేసిన అభ్యర్థులకు బుజ్జగింపులు ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం నుండే గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేసిన వారందరి గురించి ఆరా తీసే ప్రయత్నంలో తలమునకలయ్యారు. నేరుగా పెద్దలే బుజ్జగింపడానికి రంగంలో దిగారు. గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి 127 అభ్యర్థులు నామినేషన్ వేశారు. సీఎం కేసీఆర్ రెండు నామినేషన్ సే ట్లు, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ రెండు నామినేషన్ సెట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి రెండు నామినేషన్ సెట్లు, ఇతరులు 151 నామినేషన్లు వేశారు. రాష్ట్రంలో అత్యధికంగా ఇక్కడే నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ వేసి తమ సమస్యలపై నిరసన తెలియజేయడానికి బాధితులు ప్రయత్నిస్తున్నారు. ప్రతి ఎన్నికల్లో పోటీ చేసేవారు ఈసారీ నిలబడ్డారు. రంగారెడ్డి జిల్లా వట్టి నాగులపల్లిలోని శంకర్‌హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధితులు నామినేషన్ వేశారు. ఈ ప్లాట్ల బాధితులు 1983లో 400 ఎకరాల భూమిని రైతుల వద్ద కొనుగోలు చేసి 3300 ప్లాట్లుగా అభివృద్ధి చేసుకున్నారు. వీటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సైతం పక్కగా ఉన్నాయి. రైతుల భూములు తీసుకుని ప్లాట్లు చేసి ప్రభుత్వం జీవో వల్ల ఆ ప్లాట్లు నిర్మాణాలు చేపట్టలేక పొజిషన్‌లో ఉన్నారు. ధరణి వచ్చిన తర్వాత ప్లాట్లు వ్యవసాయ భూమిగా రికార్డులలో మార్చి బడాబాబులు రాజకీయాలు చేసి కాజేచేయాలని ప్రయత్నించినట్లు నామినేషన్లు వేసిన బాధితులు ఆరోపిస్తున్నారు. సమస్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేకపోయిందని నామినేషన్ వేసి నిరసన తెలిపారు. సీఎం కేసీఆర్ నామినేషన్ వేసిన రోజే 25 మంది, చివరి రోజు శుక్రవారం మరో 30 మందికిపైగా నామినేషన్ వేశారు. మల్లన్న సాగర్ నిర్వాసి సైతం నామినేషన్ వేశారు. తమిళనాడులోని పాలెం జిల్లా మిట్టనూరు దాం తాలూకాకు చెందిన పద్మరాజన్ ఈనెల మూడన నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటివరకు ఆయన దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికల్లో 236 నామినేషన్ వేసినట్లు చెప్పారు. ఈ నెల 13వ తేదీ వరకు నామినేషన్ల పరిశీలన చేస్తున్నారు. 15 వరకు విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. అనంతరం అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఈ నెల 28 వరకు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవచ్చు. ఈ నెల 30న పోలింగ్ జరగనున్నది. నామినేషన్లు వేసిన అభ్యర్థులను ఆయా పార్టీల పెద్దలు ఫోన్ల ద్వారా వారిని రప్పించుకుంటున్నట్లు తెలిసింది. ఎన్నికల తర్వాత మీ సమస్యలు పరిష్కరిస్తామని పార్టీ పెద్దలు బుజ్జగిస్తున్నారు. నష్టం ఏ స్థాయిలో జరిగిందో పరిశీలించి న్యాయం చేస్తామని చెప్పుకొస్తున్నారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్నసాగర్, పోచమ్మసాగర్ నిర్వాసితులు సైతం కొందరు నామినేషన్లు దాఖలు చేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులో భూములు ఇండ్లు కోల్పోయి రోడ్డున పడ్డామని మల్లన్నసాగర్ నిర్వాసితులు ఆవేదన చెందారు. ప్యాకేజీ పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడం ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమస్యలు అధికారులకు వివరించినా పట్టించుకోవడంలేదని వారు తెలిపారు. అధికార పార్టీ ప్రభుత్వంపై నిరసన తెలిపేందుకే నామినేషన్ వేశామని చెప్పుకొచ్చారు. పెద్దల బుజ్జగింపు ఎంతవరకు సక్సెస్ అవుతుందో 15 తేదీ ఉపసంహరణ వరకు వేచి చూద్దాం.

సీఎం కేసీఆర్‌ను సంపూర్ణంగా విశ్వసిస్తున్న ముదిరాజులు

చెరువులు , కుంటలు ప్రాజెక్టులపై పూర్తి హక్కులు కల్పించిన కేసీఆర్

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



నవతెలంగాణ-గజ్వేల్

ముదిరాజులకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ పట్ల సంపూర్ణ విశ్వాసంతో ఉన్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ముదిరాజులకు న్యాయం జరిగిందని, అంతేకాకుండా చెరువులు, కుంటలు, ప్రాజెక్టులపై పూర్తి హక్కులు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గత ప్రభుత్వాలు ముదిరాజులను నిర్లక్ష్యం చేయగా, రెండు లక్షలు ఉన్న మత్స్యకార సభ్యత్వాలను 4లక్షలకు పెంచి ఆర్థిక ప్రోత్సాహం అందించారన్నారు. అలాగే రాజకీయంగా ప్రోత్సహిస్తూ వివిధ నామినేటెడ్ పదవులు ఇవ్వగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్‌ను ఎమ్మెల్సీగా నామినేట్ చేసి డిప్యూటీ చైర్మన్‌గా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ముదిరాజులు మరింత బలపడాల్సి ఉందని, ఇందుకోసం కేసీఆర్ పూర్తి సహకారం అందిస్తారన్నారు.

శ్రీవాణి టెక్నో స్కూల్లో ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని శ్రీవాణి టెక్నో స్కూల్లో ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నెహ్రూ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు ఝాన్సీ లక్ష్మీబాయి, విద్యార్థులు వివిధ వేషాధారణలు ధరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సత్యం మాట్లాడుతూ దేశానికి మొదటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను బాలల దినోత్సవం గా జరుపుకుంటామని, ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా సాంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల నోట హరీశ్‌రావు మాట

ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



ఎక్కడ చూసిన ప్రజల నోట హరీశ్‌రావు మాట వినిపిస్తుందని ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ అన్నారు. శనివారం నారాయణరావుపేట మండల పరిధిలో లక్ష్మీదేవిపల్లి గ్రామంలో హరీశ్‌రావుకు మద్దతుగా ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ స్వప్న ప్రభాకర్ బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు గడపగడపకు లబ్ధి జరిగిందని దేశంలో ఎక్కడా లేని పథకాలు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోనయ్యగారి ఎల్లయ్య, సీనియర్ నాయకులు పెద్దన్న పంతులు, ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ బిక్షపతి పాల్గొన్నారు.

పదేండ్ల పరిపాలనలో అంతా అవినీతే

ఎన్నికల ప్రచారంలో కవ్వంపల్లి సత్యనారాయణ

నవతెలంగాణ-బెజ్జంకి



రాష్ట్ర ప్రజలు తెలంగాణ వాదం పై ఉన్న అభిమానంతో బీఆర్ఎస్‌కి పదేండ్లు అధికారం కట్టబెడితే అభివృద్ధి పేరునా అంతా అవినీతికి పాల్పడి దోపిడీ చేశారని మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. శనివారం మండల పరిధిలోని గూడెం, లక్ష్మీపూర్, వీరాపూర్, తోటపల్లి గ్రామాల్లో కవ్వంపల్లి మండల కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో రాష్ట్ర ప్రజలందరికి అమలు చేస్తామని కవ్వంపల్లి తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

నవతెలంగాణ-తొగుట

మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మన కులదైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను తొగుట మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు పయ్యావుల శ్రీనివాస్ మాట్లాడుతూ ధన్వంతరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా కమిటీ పిలుపుమేరకు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కర్ణాకర్, సురేష్, శంకర్, అనిల్, బాలయ్య, వెంకటేష్, హరీష్, సాయి కిరణ్, సురేష్ పాల్గొన్నారు.

